ఆంధ్రజ్యోతి
andhrajyothy.com శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.5 | కనిష్ఠం 15.8
నిజామాబాద్
జిల్లా వార్తలు
5
శనివారం 23 నవంబరు 2024



## ప్రారంభమైన పోతులింగయ్య ఉత్సవాలు

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి యేటా కార్తీకమాసంలో నిర్వహించే శ్రీ పోతులింగయ్య మందిర ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం వేదమంత్రాలతో దేవతామూర్తులకు అభిషేకం నిర్వహించారు. స్వామికి విశేష పూజలు అర్చకులు జరిపారు. రెండో రోజు శనివారం పోతులింగయ్య స్వామికి ప్రత్యేక పూజలు, హారతి, మహా అన్నప్రసాదం నిర్వహించనున్నారు.



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

## వివరాల నమోదులో తప్పిదాలు చేయొద్దు

● కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

నందిపేట, నవంబరు 22: సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేటప్పుడు ఎటువంటి తప్పిదాలు జరుగొద్దని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వే వివరాలు నమోదును పరిశీలించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను పూర్తిగా నమోదు చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు మాట్లాడుతూ.. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల లింకును జతపరుస్తూ వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేయాలని సూచించారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూఅన్ని వివరాలను నమోదు చేయాలన్నారు. శిక్షణ సందర్భంగా సూచించిన అంశాలను తప్పకుండా పాటించాలన్నారు. చిత్తశుద్ధితో పని చేస్తే సర్వే వివరాల నమోదులో ఎటువంటి పొరపాట్లు జరుగవని, నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతిక సమస్యలు తలెత్తిన అధికారుల దృష్టికి తేవాలని కలెక్టర్ ఆపరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్ రావు, మండల తహసీల్దార్ ఆనంద్ కుమార్ వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నందిపేట మండల కేంద్రంలో ఐలాపూర్ సొసైటీ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో ఆయన మాట్లాడారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరించిన రెండు, మూడు రోజుల్లోనే డబ్బులు ఖాతాలో జమ చేసేటట్లు చర్యలు చేపట్టామని, సన్నరకం క్వింటాలు ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ కూడా రైతు ఖాతాల్లో జమ చేస్తుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్, సీఈవో దాసరి నరహరి, రైతులు ఉన్నారు.

### కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు లేకుండా చూడాలి

డొంకేశ్వర్: డొంకేశ్వర్ సొసైటీ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు శుక్రవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. సన్నరకం ధాన్యానికి రూ.500 అదనంగా ప్రభుత్వం ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, మండల కేంద్రంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సొసైటీ చైర్మన్ భరత్‌రెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి, కల్లెం గంగారెడ్డి, ఆర్డీవో రాజాగౌడ్, తహసీల్దార్ నరేష్, ఏవో మధుసూదన్, సొసైటీ కార్యదర్శి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాలు..

ఆంధ్రజ్యోతి ఫోకస్

# దళారులకు అడ్డాలు!

## సామాన్యులకు అందని రెవెన్యూ సేవలు



● నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో పేరుకుపోయిన ఫైళ్లు

● కార్యాలయం వద్ద దళారులు

» మీసేవ నిర్వాహకులే ఏజెంట్లు
» సర్టిఫికెట్ల కోసం సామాన్యుల పడిగాపులు
» పైసలు ఇస్తేనే పూర్తవుతున్న పనులు
» పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు

నిజామాబాద్ అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సామాన్యులకు సేవలందించేందుకు ఉన్న తహసీల్దార్ కార్యాలయాలు దళారులకు అడ్డాలుగా మారాయి. నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో దళారులదే హవా కొనసాగుతోంది. ఏ సర్టిఫికెట్ కావాలన్నా.. ఏ పని కావాలన్నా దాని కొక రేటు పెట్టి దళారులు పనులు చేస్తున్నారు. సామాన్యుడు కుల, ఆదాయ, ఫ్యామిలీ, ఇతరత్ర సర్టిఫికెట్లతో పాటు ఇతర సేవల కోసం దరఖాస్తులు చేసుకున్న వాటన్నింటిని బుట్టదాఖలు చేస్తున్నారు. మీసేవ నిర్వాహకులు నేరుగా తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లి వారి సర్టిఫికెట్లను మాత్రం జారీ చేయించుకుంటున్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లో కొంత మందిని ఏజెంట్లుగా నియమించుకొని మీసేవ నిర్వాహకులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా పనులు కానిస్తున్నారు. ఇవన్నీ తహసీల్దార్ల కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని కార్యాలయాల్లో తహసీల్దార్ల బంధువులు తిష్టవేసి పనికో రేటు చొప్పున మామూళ్లు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నగరంలోని నార్త్ తహసీల్దార్ కార్యాలయం దళారులకు అడ్డాగా మారుతోంది. గత కొన్ని నెలలుగా ఫైళ్లన్నీ పెండింగ్‌లో ఉండటమే ఈ ఆరోపణలకు కారణం. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం రెండు మూడు నెలలు వేచి చూడాల్సిన పరిస్థితి నిజామాబాద్ నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో ఉంది. ఎల్లమ్మగుట్టకు చెందిన ఓ మహిళ తన భర్త చనిపోయిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం సెప్టెంబరు నెలలో దరఖాస్తు చేసినా.. ఇప్పటికీ అధికారులు క్షేత్రస్థాయి విచారణ కూడా చేయకపోవడం విమర్శలు తావిస్తోంది. ఇలా అనేక ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ ఇతరత్ర సర్టిఫికెట్లన్నీ కుప్పలుగా నార్త్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయి. సౌత్ కార్యాలయంలోనూ సర్టిఫికెట్లు పెండింగ్‌లో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

### మీసేవ నిర్వాహకులదే హవా...

తహసీల్దార్ కార్యాలయాలకు సామాన్యులు వెళ్లి పనులు చేయించుకుంటున్న సందర్భాలు కనిపించడం లేదు.

**సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం వాస్తవమే..**

: నాగార్జున, నార్త్ తహసీల్దార్

నిజామాబాద్ నగరంలోని నార్త్ తహసీల్దార్ కార్యాలయం పరిధిలో సర్టిఫికెట్ల జారీల విషయం లో కొంత ఆలస్యం జరుగుతోంది. సిబ్బంది లేకపోవడం సమగ్ర సర్వే తదితర విషయాలలో సిబ్బంది బిజీగా ఉం డటంతో సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం జరుగుతోంది. దళా రుల ద్వారా సర్టిఫికెట్లు జారీ చేస్తాం అనడంలో వాస్తవం లేదు. సామాన్యులు ఎవరు వచ్చిన సర్టిఫికెట్లను జారీ చేస్తున్నాం.

సర్టిఫికెట్లు తీసుకొని కార్యాలయాలకు వెళితే అక్కడ సిబ్బందితో పాటు తహసీల్దార్లు ఫీల్డ్ విజిట్ పేరుతో కార్యాలయాల్లో అందుబాటులో ఉండటం లేదు. అదే సాయంత్రం సమయాల్లో మీసేవ నిర్వాహకులకు మాత్రం అందుబాటులో ఉంటూ వారి ద్వారా అప్లయి చేసిన సర్టిఫికెట్లను మాత్రం అధికారులు క్లియర్ చేస్తున్నారు. మీసేవ కేంద్రాల్లో ప్రజలు దరఖాస్తులు చేసుకునేటప్పుడే మీకు సర్టిఫికెట్లు తొందరగా కావాలంటే ఒకరేటు అంటూ.. ఫిక్స్ చేసి కొందరు మీసేవ నిర్వాహకులు తహసీల్దార్ కార్యాలయాల్లో తిష్టవేసి సర్టిఫికెట్లను జారీ చేసుకుంటున్నారు. సామాన్యులు మాత్రం నెలల తరబడి సర్టిఫికెట్ల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. సర్టిఫికెట్ కొకరేటు చొప్పున మీసేవ నిర్వాహకులతో పాటు తహసీల్దార్ కార్యాలయాల బయట కొంత మంది దళారులు సర్టిఫికెట్లను ఇప్పిస్తామని సామాన్యుల దగ్గరి నుంచి డబ్బులను వసూలు చేస్తున్నట్లు ఆరోపణ లు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాల్లో దళారుల దందా నడుస్తున్నా జిల్లా అధికారులు మాత్రం చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

### నాలా అనుమతుల్లో అక్రమాలు..

నిజామాబాద్ నార్త్, సౌత్ తహసీల్దార్ కార్యాలయాల పరిధిలో విలువైన భూములు ఉన్నాయి. నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్ వెంబటి గల భూములకు నాలా అనుమతులు తహసీల్దార్లే ఇవ్వాల్సి

మిగతా 8వ పేజీలో...

## రైల్వే ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణమయ్యేనా?

» డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌లో వంతెన లేక ఇక్కట్లు పడుతున్న ప్రయాణికులు
» ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఆర్‌యూబీ ఏర్పాటు చేయాలని పలుమార్లు వినతి
» ఎంపీ పట్టించుకోవాలని వేడుకోలు



7

## ప్రమాదాలకు నెలవుగా 63వ జాతీయ రహదారి!

7

» మూల మలుపుల వద్ద రహదారిని కమ్ముకున్న చెట్ల కొమ్మలు
» కమ్మర్‌పల్లి వద్ద కనిపించని సూచిక బోర్డులు
» కొమ్మలను తొలగించి ప్రమాదాలను నివారించాలంటున్న స్థానికులు

## జిల్లాలో వరి గడ్డిని కాల్చివేస్తున్న రైతులు

» భూసారం దెబ్బతింటుందన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు
» రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు



7



# ఆశ చూపి.. నిండా ముంచి!

## స్వల్ప వ్యవధిలో అధిక లాభాల పేరిట కేటుగాళ్ల మోసాలు

» కష్టార్జితాన్ని కొల్లగొడుతున్న కేటుగాళ్లు
» అధిక డబ్బుల పేరిట మోసాలు
» ఒకరు రూ. 12కోట్లతో.. మరొకరు రూ. 3కోట్లతో టోకరా
» లబోదిబోమంటున్న బాధితులు
» ఆలస్యంగా వెలుగులోకి వస్తున్న ఘటనలు

ఖిల్లా, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): స్వల్ప వ్యవధిలో అధిక డబ్బులు పొందాలనే అత్యాశతో మోసగాళ్ల వలలో చిక్కి వారి చేతుల్లో మోసపోతున్న ఘటనలు జిల్లాలో తరచూ వెలుగులోకి వస్తున్నాయి. నమ్మించి మోసం చేయడం.. అధిక డబ్బు వస్తుందని ఆశ చూపి అమాయక ప్రజలను తమ ఉచ్చులో పడేస్తున్నారు కేటుగాళ్లు. ఒక్కొక్కరి వద్ద లక్షల రూపాయలు తీసుకుని కుచ్చుటోపీ పెడుతున్నారు. అత్యాశకు పోయిన ప్రజలు వారి మాటలను నమ్మి తామ కష్టార్జితాన్ని వారి చేతుల్లో పెడుతున్నారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల కాలంలో జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి తన వెంచర్లలో పెట్టుబడులు పెడితే రెట్టింపు లాభాలు ఇస్తానని పలువురిని నమ్మబలికి సుమారు రూ.12కోట్లతో ఉడాయించాడు. అదే విధంగా కామారెడ్డి జిల్లాకు చెందిన ఓ మహిళ జిల్లా కేంద్రంలో మకాం పెట్టి అమాయక మహిళలకు అధిక డబ్బు ఆశ చూపి వారి వద్ద నుంచి సుమారు రూ.3 కోట్లు రాబట్టుకుని పరారైంది. దీంతో బాధితులు ఆమెపై ఒకటో టౌన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులనే బురిడీ కొట్టించి ఏకంగా ఓ పోలీసు అధికారి పైనే హైకోర్టులో కేసు పెట్టి తప్పించుకుంది. పోలీసు స్టేషన్ సిబ్బందిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. పోలీసు స్టేషన్‌లో నానా హంగామా చేసి బాధితులకు న్యాయం జరగకుండా చాకచక్యంగా తప్పించుకుంది. తన సోదరి న్యాయ శాఖలో ఉద్యోగి అని చెప్పుకుంటూ.. పోలీసులతో పాటు బాధితులను బెదిరింపులకు గురిచేసింది. అదే విధంగా తన బంధువు అధికార పార్టీలో ఉన్నత పదవిలో ఉన్నారని, ఆయన అండదండలు పుష్కలంగా ఉన్నాయని చెప్పుకుంటూ తప్పించుకు తిరుగుతోంది.

### తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం!

జిల్లా కేంద్రంలోని ఒకటో టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ముస్తయిద్‌పుర కాలనీకి చెం దిన వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వెంచర్లు చేశాడు. ఆ వెంచర్లలో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయాన్ని వచ్చేలా చూస్తానని అమాయకులను నమ్మబలికాడు. దీంతో ఆయన మాటలను నమ్మిన కొందరు ఎన్ఆర్ఐలు, పదవీ విరమణ చేసిన వారు లక్షల్లో పెట్టుబడులు పెట్టారు. బదులుగా వారికి చెల్లని చెక్కులు, బాండ్‌పేపర్‌లు రాసి ఇచ్చాడు. తీరా వారిని నట్టేట ముంచి కనిపించకుండా పోయాడు. దీంతో బాధితులు ఎవరికి చెప్పుకోలేక లోలోపల మదన పడుతున్నారు. పైగా ఆయనకు అధికార పార్టీ ప్రజాప్రతినిధి అండదండలున్నాయనే ప్రచారం వల్ల ఆయన వల్ల తమకు ఎటువంటి ముప్పు కలుగుతుందోనన్న భయంతో కిమ్మనకుండిపోయారు.

**ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం..**

సదరు వ్యక్తులు చేసిన మోసాలపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు. ఫిర్యాదు చేస్తే సదరు వ్యక్తులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనుమానం రాగానే పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

: రఘుపతి, ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో

### చెల్లని చెక్కులతో మోసం..

వెంచర్లలో పెట్టుపడులు పెట్టిన వారికి బ్లాంక్ చెక్కులను ఇచ్చాడు. అయితే సదరు వ్యక్తి కొంత కాలంగా కనిపించకుండా పోవడంతో వారికి ఇచ్చిన చెక్కులను సదరు వ్యక్తి ఖాతాలో జమ చేశారు. అయితే సదరు వ్యక్తి ఖాతాలో తగినంత సొమ్ము లేకపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది.

### కుమారుడు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు

బాధితులకు సకాలంలో డబ్బు లు చెల్లించడం ఇష్టం లేని సదరు వ్యక్తి బాధితుల నుంచి తప్పించుకుంటూ తిరుగుతున్నాడు. పైగా

మిగతా 8వ పేజీలో...

## రైస్ మిల్లర్లకు
# ధాన్యం కేటాయింపులు

» ప్రతీ మిల్లు కెపాసిటీలో 50 శాతం ధాన్యం కేటాయింపు
» ఇప్పటి వరకు 3.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
» రైతుల ఖాతాల్లో రూ.369 కోట్ల జమ
» సన్నరకాలకు డిమాండ్ ఉండటంతో అధికంగా సేకరిస్తున్న మిల్లర్లు
» 50 శాతానికి మించి మిల్లులకు కేటాయింపులు చేయవద్దని అధికారులకు మిల్లర్ల విజ్ఞప్తి

నిజామాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసిన యంత్రాంగం మిల్లర్లకు కేటాయింపులు చేస్తున్నారు. వారి నుంచి అండర్‌టేకింగ్ తీసుకుంటూ ధాన్యాన్ని తరలిస్తున్నారు. జిల్లాలో సీఎంఆర్ కింద 80 శాతం బియ్యాన్ని ఇచ్చిన అన్ని మిల్లులకు ఈ కేటాయింపులను చేస్తున్నారు. మిల్లుల యజమానులు నిరాకరిస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లు కెపాసిటీలో 50శాతం తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశాలు ఇస్తున్నారు. గతంలోలాగా మిల్లుల యజమానులు నిరాకరిస్తే అనుమతులను సమీక్షించడంతో పాటు ధాన్యం కేటాయింపులను చేస్తున్నారు. నిర్ణీత సమయంలో సీఎంఆర్ కింద బియ్యాన్ని అందించాలని ఆదేశాలను ఇస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 670 కేంద్రాల ద్వారా ఈ ధాన్యాన్ని కొంటున్నారు. క్వింటాలు ధాన్యం ఏగ్రేడ్‌కు 2320 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. సాధారణ రకానికి క్వింటాలుకు 2300 రూపాయలకు సేకరిస్తున్నారు.

మిగతా 8వ పేజీలో...



## ఏర్గట్ల పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన ఆర్మూర్ ఏసీపీ


ఏర్గట్ల పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వెంకటేశ్వర్ రెడ్డి

ఏర్గట్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆర్మూర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అందులో భాగంగా స్టేషన్ లోని రికార్డులను తనిఖీతో పాటు పరిసరాల ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారికి వారి సమస్యలను పరిష్కరిచాలని ఎస్సై రాముకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింబాద్రిగుట్ట ఆలయ హుండీ లెక్కింపు

భీమ్‌గల్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): లింబాద్రిగుట్ట దేవాస్థానంపై గల హుండిని దేవదాయ పరిశీలకులు కమలమ్మ ఆలయ దర్మకర్తలు నంబి వంశస్థుల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో లెక్కించారు. హుండి ఆదాయం నాణెలతో కలిపి రూ.14లక్షల 85వేల752 కాగా అన్నదాన సత్రం హుండి రూ.6లక్షల 315రూపాయలు లెక్క వచ్చినట్టు ఆలయ దర్మకర్త పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది చిన్నయ్య, సతీష్, ఆలయ దర్మకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో పెరిగిన విద్యాప్రమాణాలు

ముప్కాల్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేసిందని, విద్యప్రమాణాల మెరుగైనట్టు మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం బాల్కొండ మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు ఇంటర్‌క్టావ్ ప్లాట్ ప్యానల్స్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులకు బ్లాక్ బోర్డు స్థానంలో ప్లాట్‌ప్యానల్స్ అందుబాటులోకి వచ్చాయని అందుబాటులోకి వచ్చాయని, దీని ద్వారా ఉపయోగాల గురించి ప్రయోజనాలు అడియో, వీడీయో ప్రదర్శించడం అంతర్జాతీయ పాఠశాలలో కూడా తరగతి గదులతో పోలుస్తున్నట్టు ఆయన తెలిపారు. విద్యార్థులు ఏలాంటి ప్రశ్నాలు అడిగిన గోగుల్‌లో సర్చ్ చేసి డిజిటల్ స్క్రీన్ ద్వారా వారికి బోధించవచ్చని దీనిని ఉపయోగించే పద్ధతి గురించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలను తొలగించాలి

భీమ్‌గల్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ ముస్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారుల వెంట పెట్టిన ఫ్లెక్సిలను తొలగించాలని అన్ని పార్టీల ప్రజాప్రతినిధులకు, నాయకులకు ముస్సిపల్ కమిషనర్ రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు రహదారుల వెంట ఉన్న డివైడర్‌కు ఫ్లెక్సిలు పెట్టడం వల్ల వాహనదారుల దారి కనబడక ప్రమాదాలకు గురవుతున్నారని, డివైడర్‌కు రహదారుల వెంట ఏర్పాటు చేసిన ఫ్లెక్సిలను రెండు రోజుల్లో తొలగించాలని తెలియాజేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని

భీమ్‌గల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఈనెల 29, 30వచ్చే నెల 1వరకు ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు జూనియర్ బాలికల విభాగంలో పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన అక్షయ ఎంపికైనట్టు ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు లింబాద్రి తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీలలో అక్షయ ప్రతిభకనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని అక్షయను, పీడీ రమణను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవ్, రఘువస్, మురళీ, రాములు, వినోద్, రాజేందర్, తదితరులు ఉన్నారు.

## బీఆర్‌ఎస్ హయాంలోనే ఇసుక దందా : కాంగ్రెస్

భీమ్‌గల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పాలనీలో ఇసుక అక్రమ రవాణా కొనసాగిందని అని ఇప్పుడు అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భీమ్‌గల్ పట్టణ కేంద్రంతో పాటు బడాభీమ్‌గల్ గ్రామంలో డబుల్ బెడ్‌రూంల పేరిట వందల ట్రిప్పులు ఇసుక డంప్ చేసుకొని హైదరాబాద్‌కు తరలించిన ఘటన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్నిదని ఇదీ తెలుసుకొలేని నాయకులు కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధిపొందడానికి ప్రయత్నిస్తున్నారని ఇదంతా గమనించిన ప్రజలు వీరిని ప్రతిపక్షంలో కూర్చొబెట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా ఒక్కోక్కటి ఇచ్చిన హామీల మేరకు నెరవేర్చుకుంటూ ముందుకు పోతుందని తెలిపారు. ఈ సమావేశంలో మండల పట్టణ అధ్యక్షుడు స్వామి, పీసీసీ డెలిగేట్ కుంట రమేష్, ఎస్సీసెల్ నాయకులు పర్స అనంత్‌రావు, మహిళ నాయకులు కల్పన, గంగామణి, సోషల మీడియా కోఆర్డినేటర్ రాజేష్, తదితరులున్నారు.

## గిరిజన భూములను తీసుకోవడం అప్రజస్వామ్యం : సీపీఐఎంఎల్ మాస్‌లైన్

ఆర్మూర్‌టౌన్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): అడవి బిడ్డలైన గిరిజన భూములను లగచార్లలో ఫార్మకంపెనీ కొరకు తీసుకోవడం అప్రజస్వామ్యమని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వి.ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కుమార్‌నారాయణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటిలు అమలు సంపూర్ణం కాలేదని, రైతు భరోసాకు అతిగతి లేదని, ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ 40శాతం పూర్తయిందని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీకెఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవరాం, సత్తెక్క, నరేంధర్, అనిష్, అర్వింద్ రవి, మనోజ్; శీను, పద్మ, రమేష్, శంకర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జక్రాన్‌పల్లి, నవంబరు22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి 9వ సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి విష్ణు చైతన్య ఎంపికైనట్టు వ్యాయమ ఉపాధ్యాయుడు గంగామోహన్ తెలిపారు. మెదక్ జిల్లాలోని మసాయిపేట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 23, 24తేదీలలో జరిగే రాస్థాయి 9వ సబ్‌జూనియర్ సాఫ్టుబాల్ పోటీలలో విష్ణువర్ధన్ పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేసిన జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విష్ణుచైతన్యను ఎంఈవో శ్రీనివాస్ ఉపాధ్యాయలు, వీడీసీసభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

## సునీల్‌రెడ్డిని సన్మానించిన వీడీసీసభ్యులు

వేల్పూర్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం వాడి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. వాడి గ్రామానికి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయడంతో పాటు ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి డ్రికింగ్‌వాటర్ పైప్‌లైన్, బోరు మోటర్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సునీల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు నెలల పాప లభ్యం

● శిశుగృహకు తరలించిన అధికారులు


ఎస్‌ఐ సమక్షంలో పాపను స్వాధీనం చేసుకున్నఅధికారులు

నవీపేట,నవంబరు22(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోకన్‌పల్లి పంచాయతీ పరిధిలోని అంజుమాన్ ఫారంకు చెందిన శారద అనే మహిళ వద్ద రెండు మాసాల వయసు గల గుర్తు తెలియని పాప శుక్రవారం లభ్యమైంది. ఐసీడీఎస్ అధికారులు, పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అంజుమాన్ ఫారంకు చెందిన జంగిడి శారద, రవి దంపతులకు 11సంవత్సరాల వయసు గల ఇద్దరు కవల కూతుళ్లు, 8సంవత్సరాల వయసు గల కుమారుడు ఉన్నారు. భార్యభర్తలిద్దరు కూలీ పని చేసుకుని జీవిస్తుంటారు. గురువారం శారద వద్ద రెండు మాసాల వయసు గల పాప ఉన్నట్లు స్థానికులు అంగన్‌వాడీ టీచర్ సుష్మకు సమాచారం అందించారు. వెంటనే ఆమె పాప విషయంపై శారదను విచారించగా ఆమె పొంతన లేని సమాధానాలు ఇచ్చింది. దీంతో ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందించారు. శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు స్వప్న, గణేష్‌లతో పాటు పోలీసు సిబ్బంది అంజుమాన్ ఫారం వెళ్లి విచారణ జరిపారు. శారద అధికారులకు సైతం పొంతనలేని సమాధానం ఇవ్వడంతో వెంటనే ఆమెను పాపతో సహ నవీపేట పోలీస్ స్టేషన్ తరలించారు. పోలీసు స్టేషన్‌లో శారద మాట్లాడుతూ తాను బుధవారం ధర్మాబాద్ నుండి నవీపేటకు రైలులో వస్తుండగా గుర్తు తెలియని మతిస్థిమితం లేని మహిళ తనకు పాపను ఇచ్చిందని పేర్కొంది. అనంతరం పాపను అధికారులు జిల్లా కేంద్రంలోని శిశు గృహకు తరలించారు. ఈ విషయంపై ఎస్‌ఐ వినయ్ మాట్లాడుతూ జంగిడి శారద వద్దకు పాప ఎలా వచ్చింది అనే విషయంపై విచారణ జరుపుతున్నామని అన్నారు.

## వికలాంగులకు 6వేల పెన్షన్ ఇవ్వాలని ధర్నా



గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ఎడపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : వికలాంగులకు 6వేల పెన్షను వెంటనే ఇవ్వాలని కోరుతూ శుక్రవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల పంచాయితీ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి ఏశాల గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా వికలాంగులకు 6వేల పెన్షన్‌ను వెంటనే ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం అవుతున్నా ఇప్పటి వరకు ఇవ్వలేదని వెంటనే ప్రతి వికలాంగుడికి 6వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వితంతువులు, వృద్ధులకు 4వేల పెన్షన్ ఇవ్వాలని, శరీర అవయవాలు లేవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇస్తున్నట్లుగా నెలకు 15వేలు ఇవ్వాలని, బ్యాక్‌లాగ్ పోస్టులు అమలు చేయాలని, వికలాంగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు పెన్షన్లను ఇవ్వాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలలో మొదటగా వికలాంగులకు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల కార్యవర్గ సభ్యులు రాకేష్ వర్మ, గోఫూర్ సాయిలు, సాయమ్మ, లకం సింగ్, లలిత, సుజాత, లావణ్య, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

● జిల్లా సహకార సంఘాల అధికారి శ్రీనివాస్

బోధన్‌రూరల్, నవంబరు22 (ఆంధ్రజ్యోతి ): రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా సహకార సంఘాల అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని కల్దుర్కి సహకార సంఘాన్ని, సాలూర మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సోసైటీలలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు ధాన్యం వివరాలను ట్యాబ్ ద్వారా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఇప్పటికే 60శాతం మంది రైతులకు ధాన్యం డబ్బులను చెల్లించామన్నారు. ప్రభుత్వం ద్వారా రైతులకు బోనస్ సైతం వేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సాలూర సోసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, సోసైటీ డైరెక్టర్లు, సోసైటీ సీఈవో బసంత్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంకాపూర్‌ను సందర్శించిన ఒడిస్సా ప్రతినిధులు


అంకాపూర్ సందర్శనకు వచ్చిన ఒడిస్సా ప్రతినిధులు

ఆర్మూర్‌రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని శుక్రవారం ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు సందర్శించారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మండల, తాలూక అధికారులు పంట సందర్శనకు వచ్చారు. గురడిరెడ్డి రైతు సంఘ భవనంలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. వ్యవసాయం సాగులో ఇక్కడి రైతులు అవలంభిస్తున్న పద్దతులు, సాధిస్తున్న దిగుబడులు, పంట యాజమాన్య పద్దతులను అడిగితెలుసుకున్నారు. అంకాపూర్ అభివృద్ధి, వీడీసీ, తదితర విషయాలను ఒడిస్సా రాష్ట్ర ప్రతినిధులకు గ్రామస్థులు వివరించారు. అనంతరం పసుపు, కూరగాయల పంటలను వారు పరిశీలించారు. ప్రాసెసింగ్ యూనిట్‌లను పరిశీలించి వాటి పనితీరును అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏవో హరికృష్ణ, ఏపీవో ఉమ్మెడ సురేష్,పంచాయతీ కార్యదర్శి పుప్పాల హరిక, రైతు సంఘ ప్రతినిధి కెకె.బాజన్న, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## లీకేజీ పనులకు మరమ్మతులు



మెండోరలో లీకేజీ పనులకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

మెండోర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గత నెల రోజులుగా లీకేజీ నీళ్లు రోడుపై పారాడంతో ఆంధ్రజ్యోతిలో లీకేజీలు ఆగవు తాగునీటి సమస్య తీరదు అనే కథనం బుధవారం ఆంధ్రజ్యోతి కథనం రావడంతో స్పందించిన గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజ్‌కుమార్, సిబ్బందితో లీకేజీ పనులకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా నెల రోజులుగా రోడ్డుపై లీకేజీ నీరు పారడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో లీకేజీ నీరు రోడ్డుపై పారాడంతో కాలనీవాసులు నీటి కొరతతో ఇబ్బందులకు గురయ్యారు. లీకేజీ మరమ్మత్తులు చేయడంతో ఇక నుంచే నీటి కొరత తీరనుందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మోర్తాడ్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలికవసతులు కల్పించి కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రి దోపిడిని అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకులు సత్తెమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పీవోడబ్ల్యు, పీవైఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోర్తాడ్‌లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తెమ్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఆసుపత్రుల పరిస్థితి మారడంలేదని, పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌళిక వసతులు లేనందున మహిళలు ప్రసవానికి వెళ్ళడంలేదని, వేళ్ళడానికి భయపడుతున్నారని అన్నారు. దీంతో ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రులు ఇష్టరాజ్యంగా ఫీజుల పేరుతో దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌లు సమయానికి ఉండక ప్రైవేటు ఆసుపత్రును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులను దోపిడిలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యు జిల్లా నాయకురాలు జమున, మమత, పాల్గొన్నారు.

## మెరుగైన ఫలితాలు సాధించాలి

కమ్మర్‌పల్లి, నవంబరు 22: (ఆంధ్రజ్యోతి) : పదోతరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే శ్రద్ధగా చదివి రానున్న వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధించి ట్రిబుల్ ఐటీఐలో సీట్లు సాధించాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. శుక్రవారం మండంలోని ఉప్లూర్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు పలుసబ్జెక్ట్‌లలో ప్రశ్నించి జవాబులు రాబట్టారు. విద్యార్థుల ఫేర్‌నోట్స్, ఎన్ఏఎస్ ప్రశ్నపత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు 3,6,9 తరగతులు విద్యార్థులను ఎన్‌ఏఎస్ పరీక్షలకు సిద్ధంచేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉపాధ్యాయులు టీచర్స్ డైరీ రాయాలన్నారు. టీఎల్‌ఎం ఉపయోగించి ఆకట్టుకునేలా విద్యాబోదన చేయాలని సూచించారు. అంత కుముందు ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ ప్రకారం బోధన జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు రుచి సూచి కరమైన నాణ్యమైన భోజనాలు అందించాలని నిర్వహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న బోజనం చేశారు. అక్కడి నుండి మండలకేంద్రంలోని కస్తూర్బా బాలిక పాఠశాలను సందర్శించి పరిశీలించాఆరు. విద్యార్థుల ద్వార పాఠశాలలో పరిస్థితులు, విద్యాబోధన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. డిఈవో తోపాటు మండల విద్యాధికారి ఎన్ ఆంధ్రయ్య, హెచ్‌ఎంలు కే రాజన్న, గిరిధర్, ఉపాధ్యాయులు దేవన్న, సల్లూరి కిషన్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

బోధన్‌రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని రైతులు కార్తీక మాసం పురస్కరించుకుని శుక్రవారం బోనాల పండుగ నిర్వహించారు. పట్టణ శివారులోని పసుపు వాగు వద్ద నుండి బోనాలతో మహిళలు, రైతులు డప్పు చప్పుళ్లతో బెల్లాల్ చెరువు కట్టపై పాపా నాగమ్మ ఆలయానికి చేరుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎడపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పలు సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎడపల్లి ఏడీఈ ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఎడపల్లి సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ మేరకు తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వే 93 శాతం పూర్తి

● డాటా ఎంట్రీలో లోపాలు లేకుండా చూడాలి ● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో


సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

బోధన్‌రూరల్,నవంబరు22(ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌లో సమగ్ర కుటుంబ సర్వే 93.12 శాతం పూర్తయిందని, మిగత సర్వేను త్వరలో పూర్తి చేస్తామని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వే కోసం ఇంటికి వచ్చే ఎన్యూమలేటర్లకు ప్రజలు సహకరిస్తున్నారన్నారు. ఇప్పటికే 93శాతంపైగా సర్వే చేయడం జరిగిందని, పూర్తి సర్వే అయ్యేంత వరకు ప్రజలు సహకరించాలన్నారు. బోధన్ పట్టణంలో 88.12శాతం సర్వే పూర్తి చేశామన్నారు. బోధన్ డివిజన్‌లో గురువారం నుంచే డాటా ఎంట్రీ ప్రారంభించామని, పట్టణంలోని డిగ్రీ కళాశాలలో, మండల కార్యాలయంలో డాటా ఎంట్రీ నిమిత్తం 40కంప్యూటర్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. డివిజన్‌లోని మండల కేంద్రాలలో సైతం కంప్యూటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా డాటా ఎంట్రీని నమోదు చేయాలన్నారు. ఈ నెల 28లోపు డాటా ఎంట్రీతో సహ సర్వేను పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో గదిని ప్రారంభించిన డిప్యూటీ ఆర్ఎం

పెర్కిట్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శుక్రవారం చంటి పిల్లలకు పిలిచ్చే గదిని ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం సరస్వతి ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ చంటి పిల్లల తల్లులు దీనిని ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌టీఐ పారు, బస్టాండ్ ఆర్ఎం, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన విద్యుత్ సరఫరాకు సంస్కరణలు


విద్యుత్ అధికారుల పొలంబాట దృశ్యం

బోధన్‌రూరల్,నవంబరు22(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఓ కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాడని దాని పేరు విద్యుత్ అధికారుల పొలంబాట అని బోధన్ డీఈ ముక్తార్ అహ్మద్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ తర్ఫాలో విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు రైతుల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని రైతులకు అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్యలపై ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట పొలాల్లో విద్యుత్ వినియోగించే ప్రతి రైతు విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కలిగిఉండాలని పేర్కొన్నారు కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏడీఈ నగేష్ కుమార్; ఏఈ నాయిని కృష్ణ, ఎఫ్ఎం గంగాధర్, ఎల్ఐ జనార్ధన్, లైన్‌మెన్‌లు, జేఎల్‌ఎంలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జన్నేపల్లి చెరువులో చేప పిల్లల విడుదల


చెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న అధికారులు

నవీపేట,నవంబరు22(ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లి పెద్ద చెరువులో శుక్రవారం చేప పిల్లల విడుదల కార్యక్రమం నిర్వహించారు. జన్నేపల్లి పెద్ద చెరువులో 74వేల చేప పిల్లలతో పాటు నవీపేటలో 30వేలు, కోస్లీలో మరో 30వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయ స్వామి, మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున్, ఏవో నవీన్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, పెద్దన్న, పిట్టల భూమయ్య, చామంతి రాజు, మధు, లక్ష్మణ్ రావు, నారాయణ, ఫీల్డ్ ఆఫీసర్లు ప్రవీణ్, జానకి, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులున్నారు.

## మున్సిపల్ మేనేజర్ సీడీఎంఏకు సరెండర్

● మున్సిపల్ కమిషనర్ రాజు

ఆర్మూర్‌టౌన్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ మేనేజర్ ఎండీ.అయ్యంను సీడీఎంఏకు సరెండర్ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిఎల్ కమిషనర్‌కు మేనేజర్ మధ్య సెలవు విషయంపై వివాదం జరిగింది. ఈ వివాదం దూషణలకు వరకు వెళ్ళడంతో అక్కడ ఉన్న కౌన్సిలర్‌లు కల్పించుకొని ఇరువురిని నచ్చజెప్పి శాంతింపజేశారు. పైఅధికారి పట్ల అనుచిత ప్రవర్తించినందున మేనేజర్‌ను సీడీఎంఏకు సరెండర్ చేశామని పై అధికారులతో ప్రవర్తించిన తీరును క్రమశిక్షణ చర్యగా తీసుకొని సీడీఎంఏకు సరెండర్ చేశామని ఆయన తెలిపారు.

## ఇంటింటీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

ఎడపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటీ కుటుంబ సర్వేకు గ్రామ ప్రజలు తమవంతు సహకారం అందించాలని గ్రామ ప్రత్యేక అధికారి గబ్బర్ సింగ్ అన్నారు. శుక్రవారంం ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో ఇంటింటీ కుటుంబ సర్వే చేపడుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే కోసం ఇంటికి వచ్చే ఇన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతోకూడిన సమాచ్చారాన్ని అందించాలని సూచించారు. సర్వేలో అన్ని కాలమ్స్‌ను నింపాలని ఇన్యూమరేటరుకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి రామిరెడ్డి, ఇన్యూమరేటర్ తదితరులు ఉన్నారు.

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

ఎడపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వరి ధాన్యం సన్న రకాలకు 500 బోనస్‌ను అందించిన సందర్భంగా శుక్రవారం ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభ్యాషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నీరడి రవి కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు గోవింద్ రెడ్డి, చిట్టిబాబు,లక్ష్మన్, విజయ చందర్, గంగారాం, సుదర్శన్, అనిల్, దండెంపాల్గొన్నారు.

**డొంకేశ్వర్:** ప్రజా ప్రభుత్వం చెప్పినటువంటి మాటలను నిలబెట్టుకుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డొంకేశ్వర్ మండల కేంద్రంలో రైతులకు సన్నరకానికి రూ.500బోనస్ అదనంగా రైతుల ఖాతలో జమ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, వినయ్‌రెడ్డి చిత్రపటాలకు మండల కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ భరత్‌రెడ్డి, బాపురావు, అశోక్, నాగరాజు, శ్యామ్‌గౌడ్ ఉన్నారు.

**కోటగిరి:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని ఏఎంసీ చైర్మన్ హన్మంతు పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పోచారం, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సన్న రకం ధాన్యం పండించిన రైతులకు 500రూపాయల బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని పేర్కొన్నారు. జిల్లాలో 3వేల మందికి పైగా రైతులకు సుమారు 12.50కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టం మనోహర్, షాహీద్ పాల్గొన్నారు.

**రెంజల్:** ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 500రూపాయల బోనస్ జమ చేసినందుకు రెంజల్ మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్ మాట్లాడుతూ 500రూపాయల బోనస్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ప్రమాదాలకు నెలవు..

# 63వ జాతీయ రహదారి

● మూల మలుపుల వద్ద రహదారిని కమ్ముకున్న చెట్ల కొమ్మలు ● కనిపించని సూచిక బోర్డులు




కమ్మర్‌పల్లి పోలీసు స్టేషన్ వద్ద ప్రమాద మలుపు

కమ్మర్‌పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జాతీయ రహదారి ప్రమాదాలకు నెలవుగా మారుతుంది. నిజామాబాద్ జగిత్యాల జిల్లాల సరిహద్దు మండలమైన కమ్మర్‌పల్లికి అ టు మోర్తాడ్ మండలం ఇటుజగిత్యాల జిల్లా సరిహద్దు గండి హనుమాన్ వరకు కేవలం అరు కిలోమీటర్ల దూరం మాత్రమే జతీయ రహదారి ఉంటుంది. మెర్తాడ్ మండల సరిహద్దు శివారులో ఒక మలుపు స్థానిక పోలీసుస్టేషన్ వద్ద ఈ జాతీయ రహదారికి 90 డిగ్రీల మరో మలుపు ఉంటుంది. అక్కడి నుంచి గండి హనుమాన్ సరిహద్దువరకు మరో రెండు మలుపులు ఉంటాయి. పోలీసు స్టేషన్ వద్ద ఉన్న మ లుపు వద్దే తరుచు ప్రమాదాలు జరిగి



రహదారిపై మలుపు కనిపించకుండా కమ్ముకున్న చెట్ల కొమ్మలు



సూచిక బోర్డు లేని తిమ్మాపూర్ వెళ్లే రోడ్డు

ప్రాణాలు గాలిలో కలుస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. ఈ మలుపు రోడ్డు కిరువైపుల చెట్లు ఏపుగా పెరిగి చెట్ల కొమ్మలు అటు వైపుగా ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలకు దారితీస్తుంది. కాగా జాతీయ రహదారికి ఇరుపక్కల వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు ఉన్నా వాటివద్ద కనీస సూచిక బోర్డులు లేక ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులతో పాటు ప్రమాదాలకు లోనవుతున్నారు. మండల కేంద్రం నుంచి భీమ్‌గల్ వైపు వెళ్లే రహదారిపై సైతం ప్రమాదకర మలుపులు ఉన్నా సూచికబోర్డులు లేక తరచు ప్రమాదాలు జరుగుతాయి. జాతీయ రహదారికి ఇరువైపులా ఎత్తుగా పెరిగిన చెట్లను పూర్తి స్థాయిలో తొలగిస్తే తప్ప ప్రమాదాలు అదుపు చేయడం కష్టం అని స్థానికులు వాహనదారులు అంటున్నారు. ఈ ప్రమాద మలుపులవద్ద ప్రమాదాలు చోట చేసుకుని పదులసంఖ్యలో మృత్యువాత పడగా ఇక చిన్నా చితక ప్రమాదాలలో గాయాలతో బైడపడిన వారి సంఖ్య వందల్లో ఉంటుదని స్థానికులు చెబుతున్నారు. జాతీయ రహదారికి పక్క నుంచే ఉన్నా తిమ్మాపూర్, నాగాపూర్ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల వద్ద గ్రామాలను తెలిపే సూచిక బోర్డు లేక పోదడంతో అయా గ్రామాల నుంచి జాతీయ రహదారిపైకి వచ్చే వాహనాలు స్పీడ్‌గా మేయిన్ రోడ్డు పైకి రావడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కాలనీవాసులు రోడ్డు దాటుతూ ప్రమాదాలుకు గురవుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు ప్రమాద మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రహదారులకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి ప్రమాదాలను నివారించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



ప్రమాదకరంగా మారిన నాగాపూర్ వెళ్లే రహదారి




## జోరుగా

# గంజాయి దందా

● అడ్డాలుగా మారిన ఇందల్వాయిలోని శివారు ప్రాంతాలు

● మనోవేదనకు గురవుతున్న తల్లిదండ్రులు

ఇందల్వాయి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇందల్వాయి మండలంలో గంజాయి దందా జోరుగా సాగుతోంది. కొందరు యువకులు గంజాయికి బానిసలుగా మారి జీవితాలను చిత్తు చేసుకుంటున్నారు. గతంలో పట్టణాలకు మాత్రమే పరిమితమైన గంజాయి నేడు చాపకింద నీరులా పల్లెలకు వ్యాపించింది. ఇందల్వాయి మండలంలో యువకులు గంజాయి మత్తులో భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. గ్రామాల్లో కొందరు యువకులు గ్రామ శివారు ప్రాంతాలను అడ్డాలుగా ఏర్పాటు చేసుకుని గంజాయి తాగుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఆ మత్తులో రోడ్లపైకి వచ్చి గొడవలకు దిగుతున్నారు. బైక్‌లపై ర్యాష్‌గా డ్రైవింగ్ చేస్తూ ప్రమదాలకు కారకులవుతున్నారు.

### గంజాయి మత్తులో..

కొంత మంది యువకులు గంజాయి మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మరికొందరు యువకులు సిగరేట్‌లో తంబాకును తీసేసి గంజాయిని నింపి తాగుతున్నారు. పేపర్లు వాడుతూ గంజాయిని తాగుతున్నారు. ఇలా గంజాయికి అలవాటు పడినవారు రోజులో ఒక్కసారైన గంజాయి పీల్చకుంటే పిచ్చివాడిలా ప్రవర్తిస్తున్నారు. ఒకదశలో యువకులు బైక్‌లు, సెల్‌ఫోన్లు, బంగారం కుదువపెట్టి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా గ్రూప్‌గా ఏర్పడి గంజాయి తాగుతున్నారు. గంజాయికి అలవాటు పడ్డ యువకులు తల్లిదండ్రులపై భౌతిక దాడులకు సైతం దిగుతున్నారు. తమ బిడ్డలను తమ దారికితెచ్చుకోలేక ఎవరికి చెప్పుకోలేక తల్లిదండ్రులు తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారు.

### శివారు ప్రాంతాలే అడ్డాలు

మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ శివారు ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని గంజాయిని సిగరేట్లలో వినియోగిస్తున్నారు. గంజాయి ఆకును సిగరెట్లలో నింపుకొని తాగుతున్నారు. యువకులు, విద్యా ర్థులు అర్ధరాత్రి ఊరి చివరలో తెల్లారేదాక ఇదే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.

### సరదాగా మొదలై అలవాటుగా మారి..

గంజాయిని సేవించటం మొదట సరదాగా అలవాటు చేసుకుని ఆ మత్తులో కూరుకుపోతూ యువకులు బయటకు రాలేకపోతున్నారు. గతంలో ఈ గంజాయి అమ్ముతున్నా, తాగుతున్న కొందరిని పోలీసులు పట్టుకుని కేసులు సైతం నమోదు చేశారు. పదుల సంఖ్యలో యువకులు మత్తుకు బానిసలుగా మారుతున్నారు. సమయానికి ఆ మత్తు పదార్థం లభించకపోవడంతో సైకోలుగా ప్రవర్తిస్తూ ఎంతటి పనికైనా సిద్ధపడుతున్నారు.

### కేసులు నమోదు చేస్తాం..

**మనోజ్‌కుమార్, ఎస్సై, ఇందల్వాయి**

మండలంలో కొందరు యువకులు గంజాయి తాగుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. వారి ఆగడాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి తాగుతున్నట్లు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించండి. వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. గంజాయి అమ్మినా తాగినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మత్తులో పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు.



డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయిన గూడ్స్ రైలు




వంతెన లేక ప్రమాదకరంగా రైలు కింద నుంచి పట్టాలు దాటుతున్న ప్రయాణికులు

# ఎంపీ సాబ్.. జర ఇదరో దేఖో !

● డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌లో ఫ్లై ఓవర్ వంతెన లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు ● రైలు నిలిస్తే తప్పని ఇబ్బందులు

డిచ్‌పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా ఇదివరకు కాంగ్రెస్ నుంచి మధుయాష్కీ గౌడ్, బీఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత, ప్రస్తుత బీజేపీ ఎంపీ అర్వింద్ ధర్మపురిలకు స్థానికులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఆర్‌యూబీ ఏర్పాటు చేయాలని వందల సంఖ్యలో వినతి పత్రాలు అందజేసిన వంతెన నిర్మాణంపై ఎలాంటి కదలికరావడం లేదు. అంతేగాకుండా 6 మాసాల క్రితం డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌లో వర్చువల్ వేదికగా గోదాంల నిర్మాణానికి స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ పనులు ప్రారంభించారు. ఆ రోజు స్థానిక గ్రా మాల ప్రజలు ఘన్‌పూర్, ఇస్లాంపూర, ముల్లంగి, డిచ్‌పల్లి స్టేషన్, కంజర, కులస్‌పూర్ వాసులు రైల్వే అధికారులకు ఫ్లై ఓవర్ నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి పనులపై పురోగతి లేకపోవడంతో రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులపై మండిపడుతున్నారు. వంతెన లేక ప్రయాణికులు ఘన్‌పూర్, నుంచి డిచ్‌పల్లి స్టేసన్ వెళ్లేందుకు ఆగి ఉన్న గూడ్స్ రైళ్ల కింద నుంచి ప్రాణాలు పనంగా పెట్టి రాకపోకాలు చేస్తున్నారు. రైల్వే అధికారులు చూసిన ఎలాంటి హెచ్చరికలు, జాగ్రత్తలు చెప్పడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ప్రయాణికుల నుంచి రైల్వే అధికారులకు ఆదాయం మాత్రమే చూస్తు గ్రామీణ ప్రజలకు ఇవ్వల్సిన సౌకర్యాలను మాత్రం పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పార్లమెంట్ సభ్యుడిగా రెండు సార్లు గెలిచిన అర్వింద్ రైల్వే స్టేసన్‌ను తక్షణమే సందర్శించి ఇక్కడి సమస్యలు పరిష్కరించేల చొరవ చూపాలని స్థానికులు, బీజేపీ నాయకులు కోరుతున్నారు. అంతేగాకుండా డిచ్‌పల్లి స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేల చర్యలు తీసుకోవాలని డిచ్‌పల్లిలో తెలంగాణ పోలీస్ బెటాలియన్, యూనివర్సిటీ, సీఎంసీ వైద్య కళాశాల, ఉన్న కారణంగా ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలతో ఎంతో ఉపయోగకరంగా ప్రజలు ఉంటుందని, కోరుతున్నారు.



ఘన్‌పూర్ నుంచి రైలు పట్టాలు దాటుతున్న మహిళ

# వరి గడ్డిని కాల్చేస్తున్న రైతులు

● భూసారం దెబ్బతింటుందన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు
● వాయు కాలుష్యం పెరుగుతుందని రైతులకు వినతి
● రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు

నిజామాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో వరి కోతలను పూర్తి చేసుకున్న రైతులు గడ్డి అవసరం లేకపోవడంతో కాల్చి వేస్తున్నారు. మళ్లీ దుక్కులను సిద్ధం చేస్తూ వరి నాట్లు వేసేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల పరిధిలో పశుసంపద తగ్గిపోవడం ఆవులు, ఎడ్లు లేకపోవడం, పాలిచ్చే గేదెలు మాత్రమే ఉండటం వల్ల కొద్ది మొత్తం లోనే గడ్డిని వినియోగిస్తున్నారు. మిగతా గడ్డిని ప్రతీ సీజన్‌లో కాల్చివేస్తున్నారు. ఈ గడ్డిని కాల్చడం వల్ల కాలుష్యం పెరుగుతుంది. భూసారం కూడా దెబ్బతింటుంది. గడ్డిని కాల్చడం ద్వారా నత్రజని దెబ్బతింటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు సిద్ధమవు తున్నారు. ఏఈవోల పరిధిలో ఆయా గ్రామాలను పర్యటిస్తూ గడ్డిని నీటితో తడిపి పొలంలోనే దున్నడం వల్ల నత్రజని పెరుగుతుందని వివరిస్తున్నారు. కాల్చడం ద్వారా దిగుబడి తగ్గుతుందని పర్యావరణం దెబ్బ తింటుందని అవగాహన కల్పిస్తున్నారు. రైతులు గడ్డిని ఇష్టం వచ్చిన రీతిలో కాల్చివేయొద్దని కోరుతున్నారు. పంజాబ్, హర్యానా రాష్ట్రంలో రైతులు వరి సాగు చేస్తున్నారు. వానాకాలం సీజన్‌లో వరి పంట పూర్తి కాగానే గడ్డిని కాల్చివేస్తున్నారు. గడ్డిని కాల్చడం వల్ల ఆ రెండు రాష్ట్రాలతో పాటు ఢిల్లీలో కాలుష్యం గత కొన్నేళ్లుగా బాగా పెరిగిపోయింది. ప్రభుత్వ కార్యకలాపాలతో పాటు కార్యాలయాలను కూడా మూసివేసే పరిస్థితి ఎదురైంది. కోర్టులు కూడా గడ్డిని కాల్చివేయవద్దని ప్రత్యమ్నాయం ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. అదే రీతిలో కొన్నేళ్లుగా రాష్ట్రంలో రైతులు గడ్డిని అంటిపెడుతున్నారు. జిల్లాలో మూడు నాలుగు సంవత్సరాలుగా గడ్డి వినియోగం తగ్గడం పశుసంపద భారీగా తగ్గిపోవడంతో వానా కాలంతో పాటు యాసంగి సీజన్‌లో రైతులు పంట కోసిన తర్వా త వరి గడ్డిని అంటి పెడుతున్నారు. పొలంలోనే కాల్చి వేస్తున్నారు. దీనివల్ల పర్యావరణం దెబ్బ తింటుంది. కాలుష్యం కూడా భారీగా పెరిగి పోతుంది. ఈ రెండే కాకుండా ప్రతీ సీజన్‌లో కాల్చివేయడం ద్వారా భూసారం దెబ్బతింటుం దని వ్యవసాయ శాస్త్ర వేత్తలు రైతులకు సూచి స్తున్నారు. గడ్డి అంటి పెట్టడం వల్ల భూమిలోని నైట్రోజన్, పాస్పరస్, పొటాషియం వంటి పోష కాలు దెబ్బతింటాయని అంటున్నారు. ఇతర మై క్రో న్యూట్రియన్స్ కూడా దెబ్బతిని పంటల దిగు బడి తగ్గుతుందని అంటున్నారు. ఈ పోషకాలు పోవడం వల్ల కీటకాలు ఎక్కువగా పెరుగుతా యని వారు సూచిస్తున్నారు. వీటి వల్ల పంటలకు ఎక్కువగా తెగుళ వస్తాయని రైతులకు అవ గాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. మట్టిలో సూక్ష్మజీవులు దెబ్బతినడం వల్ల భూసారం కోల్పోతుందని పంటల దిగుబడి కూడా తగ్గుతుందని వారు రైతులకు సూచిస్తున్నారు. గడ్డిని కాల్చడం వల్ల మళ్లీ పంట వేస్తే ఎక్కువ మొత్తంలో నీటి వినియోగం కూడా జరుగుతుందని వారు వివరిస్తున్నారు. హెక్టారు భూమిలో వరి అవశేషాలను కాల్చి వేస్తే 4వేల రూపాయల విలువైన నత్రజని, భాస్వరం, పొటాషియం, సేంద్రియ కర్బనం దెబ్బతింటుందని వారు తెలిపారు. వీటితో పాటు వాయు కాలుష్యం కూడా బాగా పెరుగుతుందని వారు వివరిస్తున్నారు. వాయు కాలుష్యం వల్ల ఊపిరి తిత్తుల సమస్యలతో పాటు ఇతర సమస్యలు ఏర్పడుతాయని వారు రైతులకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లాలోని రైతువేధికల ఆధ్వర్యంలో అవగాహన నిర్వహిస్తున్నారు. గడ్డిని పొలంలోనే దున్ని మొర గబెడితే సేంద్రియ ఎరువు తయారవుతుందని వివరిస్తున్నారు. ఆ ఎరువు మళ్లీ వేసే పంటకు ఉపయోగపడుతుందని వారు రైతులకు వివరించే ప్రయత్నాలను చేస్తున్నారు. జిల్లాలో ఈ యేడాది 4 లక్షల 29వేల ఎకరాల్లో వరి పంట వేశారు. దీనిలో లక్ష ఎకరాల వరకు మాత్రమే గడ్డిని రైతులు పశువులకు వినియోగించే అవకాశం ఉంది. మిగతా గడ్డిని రైతులు పొలాల్లోనే కాల్చి వేస్తుండటంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లాలోని రైతులు తప్పనిసరిగా గడ్డిని వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడ్డిని తగల బెట్టవద్దని రైతులను కోరారు. తప్పనిసరిగా ఎక్కు వగా అవసరంలేని రైతులు భూములోనే దున్ని భూసారాన్ని పెంచుకోవాలని ఆయన కోరారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.



వరి కుప్పలను కాల్చిన దృశ్యం

## తహసీల్దార్ కార్యాలయాలు.. దళారులకు అడ్డాలు

(ఐదో పేజీ తరువాయి)

ఉండటంతో అనేక అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. అర్సపల్లి, బైపాస్ రోడ్, కంఠేశ్వర్, తదితర విలువైన ప్రాంతాల్లో నిర్మాణాలతో పాటు వెంచర్ల ఏర్పాటుకు నాలా అనుమతులు తప్పనిసరి కావడం తహసీల్దార్లకు వరంగా మారింది. నార్త్ తహసీల్దార్ కార్యాలయం పరిధిలో ఇటీవల దుబ్బ ప్రాంతంలో కొంత మంది టీచర్లు స్థలాన్ని కొనుగోలు చేయగా దీనికి రిజిస్ట్రేషన్ అనుమతుల విషయంలో భారీగా అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. అనుమతులు ఇచ్చేందుకు భారీగా డబ్బులు ముట్టచెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. అర్సపల్లి శివారులో ఓ వెంచర్‌కు నాలా అనుమతుల విషయంలోనూ పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత నెలలో నార్త్ తహసీల్దార్ పరిధిలో 10 వరకు నాళా అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బంధువు అన్నీ తానై వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికలకు ముందు ఇతర జిల్లాల నుంచి వచ్చిన తహసీల్దార్లు ఇక్కడే తిష్టవేసి బదిలీ అయ్యేలోపు దండుకునే పనిలో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పట్టణ ప్రాంతంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాలతో పాటు నగర శివారులోని నిజామాబాద్ రూరల్, మోపాల్, డిచ్‌పల్లి, మాక్లూర్, నందిపేట్, భీంగల్, ఆర్మూర్, తదితర తహసీల్దార్ కార్యాలయాల్లో విలువైన భూముల రిజిస్ట్రేషన్ల విషయంలోనూ తహసీల్దార్లు అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయాల్లో దళారులే తమ హవాను కొనసాగిస్తుండగా సామాన్యులు మాత్రం పనుల కోసం నిత్యం పడిగాపులు పడాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

## ఆశ చూపి.. నిండా ముంచి!

(ఐదో పేజీ తరువాయి)

సదరు వ్యక్తి తల్లి.. తన కుమారుడు కనిపించడం లేదని ఇటీవల ఒకటో టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇలా ముందస్తుగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే తమ జోలికి ఎవరు రారనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆన్‌లైన్‌లో రుణాలు ఇప్పిస్తామని మోసం..**

అలాగే కామారెడ్డి నుంచి వచ్చిన సదరు మహిళ జిల్లా కేంద్రంలో చిరు వ్యాపారం చేయడం మొదలు పెట్టింది. అక్కడికి వచ్చే మహిళలను తన నైపుణ్యంతో మన్ననలు పొందింది. వారితో పరిచయాలు పెంచుకుని చనువుగా ఉండడం మొదలు పెట్టింది. వారికి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించడం గురించి వివరించింది. ఆన్‌లైన్‌లో రుణాలు ఇప్పిస్తామని కొందరికి ఆశ చూపింది. ఆన్‌లైన్ వ్యాపారంలో పెట్టుబడులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించింది. మరి కొందరికి బంగారం ఇంట్లో పెట్టుకుంటే ఏమి వస్తుందని, దానిని అమ్మి డబ్బులు ఇస్తే తాను కొన్ని రోజుల్లోనే అదనపు ఆదాయాన్ని వచ్చేలా చూస్తానని నమ్మించింది. కొందరి వద్ద నుంచి లక్ష, రెండు లక్షలు తీసుకుని వారికి రోజుకు రెండువేలు, ఐదువేలు ఇవ్వడం మొదలు పెట్టింది. ఇలా చేయడం వల్ల ఒకరితో మొదలైన ఆమె వ్యవహారం చాల మంది వరకు విస్తరింపచేసింది. ఇలా వారికి తక్కువ సమయంలో అదనపు ఆదాయాన్ని ఇవ్వడంతో కొందరు ఆమె ఉచ్చులో పడిపోయారు. ఇలా కొంత కాలం ఆమె వారి మన్ననలు పొందుతున్నట్లు నటించింది. కొంతకాలంగా సాఫీగా సాగిన ఈ వ్యవహారం ముదిరి పాకాన పడడంతో తేరుకున్న ఓ బాధిత మహిళ ఒకటో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే తాను ఎవరికి నయా పైసా ఇచ్చేది లేదని పోలీసులనే బురిడీ కొట్టించింది. పైగా సదరు పోలీసు అధికారిపై హైకోర్టులో కేసు పెట్టి తప్పించుకుంది.

**సదరు మహిళ కనిపించకపోవడంతో..**

సదరు మహిళ కొంతకాలంగా కనిపించకపోవడంతో బాధిత మహిళలు న్యాయం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మోసాగాళ్లు పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ఒకరు ముందస్తుగానే కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సదరు మహిళ మాత్రం పోలీసులపైనే కేసులు నమోదు చేయడంతో బాధితులు ఎవరిని ఆశ్రయించాలో అర్థం కాకా లబోదిబోమంటున్నారు. సదరు మహిళ చేసిన మోసంపై కొందరు బాధితులు న్యాయవాదులను ఆశ్రయిస్తూ పరిష్కారం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు



ధర్పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవింద్‌పల్లి గ్రామంలో శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. గురువారం నుంచి ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆవాహిత దేవతా పూజ, కుంకుమార్చన, లక్ష్మీహవనం, సుదర్శన హవనం, తీర్థప్రసాద వితరణ జరిపారు. శనివారం మండప రాధన, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం, పూర్ణాహుతి, డోలారోహణం, పల్లకిసేవా తదితర కార్యక్రమాలు ఉండనున్నాయి. ముగింపు కార్యక్రమైన శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు.

## ఘనంగా నెట్‌బాల్ టోర్నీ

నిజామాబాద్ అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అభ్యాస స్కూల్ కరస్పాండెంట్ దివంగత చెన్న శ్రీనివాస్ మెమోరియల్ నెట్‌బాల్ టోర్నమెంట్ అండర్-14 బాలబాలికల పోటీలు శుక్రవారం నగరంలోని నాగారంలోగల రాజారాం స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలలో బాలుర విభాగంలో మొదటి బహుమతి మిట్టపల్లి, రెండవ బహుమతి సుద్దులం, మూడవ బహుమతి అభ్యాస స్కూల్ సాధించగా బాలికల విభాగంలో మొదటి బహుమతి అభ్యాస స్కూల్, రెండవ బహుమతి తిర్మన్‌పల్లి, మూడవ బహుమతి సారంగపూర్ జట్లు గెలుపొందాయి. ఈ పోటీలను అభ్యాస స్కూల్ కరస్పాండెంట్ చెన్న అన్నపూర్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవి, ఎస్‌టీఎఫ్ అధ్యక్షుడు ధర్మేందర్, నెట్‌బాల్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, రమేష్, గంగాధర్, శ్రీధర్, అనిల్‌కుమార్, ఆశజ్యోతి, నాగరాజు పాల్గొన్నారు.



# అయోధ్య రామ ధనస్సుకు పూజలు



అయోధ్య రామధనస్సు

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రాముడి కోసం తయారు చేసిన రాముడికి ప్రీతికరమైన ధనస్సుకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య భాగ్యనగర్ సీతారామ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడి కోసం 13 కిలోల వెండి, ఒక కిలో బంగారంతో తయారు చేసిన రామ ధనస్సు ఇందూరు ప్రజల దర్శనార్థం సుభాష్‌నగర్ రామాలయంలో ఉంచి ప్రత్యేక పూజలు జరిపారు. గురువారం రాత్రి నగరానికి చేరుకున్న ధనస్సుకు భక్తులు మేళతాళాలతో మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. 14 ఏండ్ల వనవాసానికి ప్రతీకగా 14 కిలోల బరువుతో రూపొందించిన ఈ ధనస్సు దేశవ్యాప్తంగా పుణ్యక్షేత్రాలలో భక్తుల దర్శనార్థం యాత్రను నిర్వహిస్తున్నారు. నగరంలోని సుభాష్‌నగర్ రామాలయంలో ఉదయం నుంచి వేదపండితుల వేదమంత్రోచ్చరణలతో అర్చకులు తులసీ మురళీధరచార్య, రాఘవాచార్యలు ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు సీతా రాముడిని, ధనస్సుని దర్శించుకొని పులకరించిపోయారు. భక్తులు రామసహస్రనామ పారాయణం చేసి ధనస్సును దర్శించుకున్నారు. జిల్లాలోని వర్ని గ్రామానికి చెందిన ఫౌండేషన్ నిర్వాహకులు గత కొన్ని సంవత్సరాలుగా అయోధ్య రామాలయ నిర్మాణం కోసం పరితపించారు. అయోధ్య రామాలయ విగ్రహ ప్రతిష్ఠాపన రోజుల్లో స్వామివారికి పాదుకలను సమర్పించారు. నేడు అయోధ్య రాముడి కోసం దేశవ్యాప్తంగా పలు క్షేత్రాల గుండా అయోధ్య రామధనస్సును దర్శింపజేసి ఏప్రిల్ 6వ తేదీకి అయోధ్య రాముని చెంతకు చేర్చనున్నారు. అయోధ్య రామ ధనస్సు సుభాష్‌నగర్ నుంచి బయలుదేరి భద్రాచలం లోని సీతారామ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించుకోవడానికి బయలుదేరింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు చల్లశ్రీనివాస శాస్త్రి, సమన్వయకర్త చంద్రశేఖర్ శాస్త్రి, రామాలయం కమిటీ అధ్యక్షురాలు సరళ మహేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ భూములను కాపాడాలి

- అదనపు కలెక్టర్‌కు పీడీఎస్‌యూ నాయకుల వినతి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్ అర్బన్/డిచ్‌పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కబ్జాకు గురైన తెలంగాణ యూనివర్సిటీ భూములను స్వాధీనం చేసుకొని కబ్జాదారుల నుంచి రక్షించాలని, యూనివర్సిటీ చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలని పీడీఎస్‌యూ నాయకులు శుక్రవారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు 2006లో ఐక్యంగా పోరాడితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిచ్‌పల్లిలో తెలంగాణ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. 574 ఎకరాల భూములను అప్పటి ప్రభుత్వం యూనివర్సిటీకి కేటాయించిందని కానీ 54 ఎకరాలను తమ సొంత భూములను కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు రికార్డులను సృష్టించి భూమిని కాజేయాలని చూస్తే అప్పటి మంత్రి సుదర్శన్‌రెడ్డి, అప్పటి కలెక్టర్ వరప్రసాద్‌లు సీరియస్‌గా స్పందించి అప్పటి ఎంఆర్‌వోను సస్పెండ్ చేశారని అన్నారు. ఈ భూములను దక్కించుకోవాలని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోర్టుకు వెళితే కోర్టు సైతం యూనివర్సిటీకి అనుకూలంగా తీర్పునిచ్చిందని 54 ఎకరాల భూమిని ఇంకా యూనివర్సిటీకి అప్పగించలేదని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ భూములను యూనివర్సిటీకి చెందేలా చూడాలని యూనివర్సిటీ చుట్టూ ప్రహరిగోడ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో తరుణ్, మహేష్, సృజన్ పాల్గొన్నారు.

## ఘనంగా ఉర్సూ ఉత్సవాలు

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలోగల హజరత్ కమల్‌షా బియాబానీ (ఆర్‌ఏ)లో శుక్రవారం ఉర్సూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా అల్ హజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ సజ్జత్ నషీన్ ఇంటి నుంచి సందల్ (గంధం) చాదర్‌ను తీసుకొని ఊరేగింపుగా దర్గాకు తీసుకొచ్చారు. చాదర్‌ను సందల్ తీసుకొచ్చేటప్పుడు భక్తులు ఘనంగా దారిపొడవున స్వాగతం పలికారు. దర్గాకు చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ వంశస్థుడు మహమ్మద్ అబ్దుల్ అజీజ్ చాదర్‌ను దర్గాకు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా మోయినొద్దీన్, జహీర్ అహ్మద్ అలీ, ఎంఏ హఫీజ్, మోయిజ్, ఎంఏ ఖాదిర్, నసీయుద్దీన్, సమీర్ అహ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా పల్లకీ సేవ

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పల్లకిసేవను నిర్వహించారు. సత్యసాయి భజనలు చేస్తూ సేవా సమితి నుంచి బయలుదేరి పలు వీధులగుండా పల్లకిసేవ సాగింది. భక్తులు దారిపొడవున సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

సుభాష్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి అండర్-14 హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగంలో కె.కృష్ణ, డి.సహజలు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలు సిద్ధిపేట జిల్లా ఉష్మాబాద్ మండలంలో జరిగాయి. ఈ పోటీలలో అత్యంత ప్రతిభకనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలు ఈనెల 27 నుంచి 30 వరకు ఛత్తీస్‌ఘడ్‌లోని మహాసముందర్‌లో జరుగనున్నాయి. ఎంపికైన క్రీడాకారులను సెయింట్ జూడ్స్ హైస్కూల్ యాజమాన్యం కిశోర్, సుమన్ చౌహాన్ తదితరులు అభినందించారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

మోపాల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి చిత్రపటాలకు శుక్రవారం మండలంలోని మంచిప్ప గ్రామ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. రైతులకు గిట్టుబాటుతో పాటు బోనస్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నిలబెట్టుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఉన్నారు.

## టీయూ సమస్యలు పరిష్కరించాలి

డిచ్‌పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్, ఎంఎస్‌ఎఫ్ అధ్యక్షుడు దినేస్ మాదిగాలు వీసీకి వినతి పత్రం అందజేశారు. వర్సిటీ అకాడమిక్ విషయంలో పరిపాలన గాడిలో పెట్టాలని ఇంజనీరింగ్ కళాశాల వర్సిటీలో ఏర్పాటు చేయాలని మిగిలిపోయిన సీట్లకు స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలన్నారు. సారంగపూర్ బీఈడీ కళాశాల అభివృద్ధిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలని వీసీని కలిసి కోరామని వారు తెలిపారు. వీసీ ని కలిసిన వారిలో ఎంఎస్‌ఎఫ్ నాయకులు సైమన్ పాల్, నవీన్, నరేశ్, శేఖర్ పాల్గొన్నారు.

## వివరాల నమోదులో తప్పిదాలు చేయొద్దు

డిచ్‌పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇంటింటి సమగ్ర సర్వే వివరాలు ఆన్‌లైన్ నమోదులో తప్పులు దొర్లకుండా చూడాలని తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో రవీందర్ డీటీ శ్రీకాంత్, ఎంఆర్‌ఐ సంతోశ్ లు సూచించారు. శుక్రవారం వారు మండలంలోని సుద్దపల్లి, గురుకుల, ధర్మారం గురుకుల పాఠశాలలను, తిరుమల నర్సింగ్ కళాశాల, వందేమాతరం పాఠశాల, ఎస్‌పీఆర్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న కంప్యూటర్ సర్వే నమోదును డాటా ఎంట్రీ తీరును వారు స్వయం గా పరిశీలించారు. ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.

## బోనస్ చెల్లించడంతో సంబరాలు

సిరికొండ నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నాలకు రూ.500 బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో వేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గం సభ్యుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, జిల్లా కార్యదర్శి గొల్ల ఎర్రన్న, కాంగ్రెస్ బి.సి సెల్ కార్యదర్శి, బాకారం సంతోష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి

సిరికొండ నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల్లో వ్యవసాయ కార్మికులకిచ్చిన హామీలన్నీటిని వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కిషోర్, సాయరెడ్డి, ఎస్.కిషోర్, రామకృష్ణ, లింబాద్రి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు అనీస్ తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్ల వేతనాలు చెల్లించాలి

మోపాల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కారోబార్లకు జీతభత్యాలను వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం డీపీవోకు మోపాల్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కారోబార్లు వినతిపత్రం సమర్పించారు. గత ఆరు నెలల నుంచి తమకు జీతభత్యాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కారోబార్లు ఆర్‌డీవోకు వివరించారు. చాలీచాలని వేతనాలతో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరారు. ఆర్‌డీవోను కలిసిన వారిలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కారోబార్లు ఉన్నారు.

## బీమన్న గజాల ఊరేగింపు

డొంకేశ్వర్, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండలం చిన్నయానం గ్రామంలో ఆదివాసి నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో బీమన్న ఉత్సవాలకు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు గంగ నదికి వెళ్ళి బీమన్నదేవునికి గంగస్నానం చేయించి గంగజలాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో ప్రధాన వీదుల గుండా గదాలను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. బీమన్న గజాలకు మహిళలు మంగళహారతులు, ప్రత్యేక పూలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గజాలను ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు. రెండవ రోజు బీమన్న కళ్యాణం, అన్నదానం నిర్వహించనున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మాంతు, శీను పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రథోత్సవం

భీమ్‌గల్‌రూరల్, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోనుగొప్పుల గ్రామంలో ప్రతీ సంవత్సరం కార్తికమాసంలో హరిహర క్షేత్రదేవాలయంలో బ్రహ్మోత్సవాలను గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈనెల 20న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రథోత్సవం కన్నుల పండుగగా జరిగింఇ. ఈ రథోత్సవానికి విద్యారణ్యభారతి హంపీ పీఠాధిపతి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంఓల సామూహిక హోమం, నిర్వహించారు. అలాగే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. మధ్యాహ్నం 3గంటలకు రథ భ్రమణం జరుగగా గోవింద నామస్మరణాలో భక్తులు రథాన్ని లాగారు. రాత్రి పుష్పయాగం, బ్రమ్మన పూజ అనంతరం పెళ్ళి కాని వారికి బాషింగము, సంతానం లేని వారికి పోలు థరము హంపి పీఠాధిపతుల చేతుల మీదుగా అందజేశారు. ఈ రథోత్సవంలో చెరుకుపల్లి వంశస్థులు చెరుకుపల్లి రవీంధర్‌రెడ్డి, విజేంధర్‌రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు

(ఐదో పేజీ తరువాయి)

జిల్లాలో కొనుగోలు కేంద్రాలను పెంచిన అధికారులు ఇప్పటి వరకు 20 రోజుల్లో 3లక్షల 69వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 369 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశారు. ప్రతీరోజు 20 నుంచి 30 కోట్ల వరకు రైతులకు చెల్లింపులు చేస్తున్నారు. ఇవే కాకుండా సన్నరకం ధాన్యం అమ్మిన రైతులకు కూడా క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ చెల్లింపును మొదలు పెట్టారు. జిల్లాలో ఇప్పటి వరకు 12.53 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశారు. ప్రతీరోజు కొంత మంది రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లాలో 330 వరకు మిల్లులు ఉండగా ఈ దఫా డిఫాల్ట్ ఉన్న మిల్లులకు ధాన్యాన్ని కేటాయించడం లేదు. జిల్లాలో గత సంవత్సరం ఖరీఫ్‌లో ధాన్యం కేటాయింపులు చేసిన మిల్లుల్లో 80 శాతం సీఎంఆర్ ఇచ్చిన వాటికి ఈ కేటాయింపులను చేస్తున్నారు. జిల్లాలోని 238 మిల్లుల వరకు ఈ ధాన్యం కేటాయింపులను చేశారు. గతంలో 2019 నుంచి 2022 వరకు కేటాయించిన ధాన్యంలో కొన్ని మిల్లుల యజమానులు పక్కదారి పట్టించడంతో వాటిని పక్కనపెట్టారు. ఆ మిల్లుల పైన ఆర్‌ఆర్ యాక్ట్ ప్రయోగించారు. వసూళ్లకు సిద్ధమవుతున్నారు.

**సన్నరకం ధాన్యం కొనుగోలు**

జిల్లాలో మిల్లర్లు సన్నరకం ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. సన్నరకాలకు మద్దతు ధరకు మించి ధర పెట్టి కొనుగోలు చేస్తున్నారు. బియ్యానికి డిమాండ్ పెరగడం వల్ల రైతుల నుంచి నేరుగా మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలకు జిల్లా నుంచి సన్నరకం బియ్యం ఎగుమతి చేస్తుండటం వల్ల వారు ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు. . కొంతమంది మిల్లర్లు తమ మిల్లింగ్ కెపాసిటీకి అనుగుణంగా ఈ ధాన్యాన్ని కొంటున్నారు. అధికారులను కలుస్తూ 30 నుంచి 40 శాతంలోపే కేటాయింపులు చేయాలని కోరుతున్నారు. కెపాసిటీకి మించి ఇవ్వడం వల్ల తమకు కూడా ఇబ్బందులు వస్తాయని వారు వివరిస్తున్నారు. బ్యాంకు గ్యారంటీకంటే ముందు అండర్‌టేకింగ్ ఇస్తున్న మిల్లర్లు గ్యారంటీ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మిల్లుల కెపాసిటీకి ఆధారంగా బ్యాంకర్లు గ్యారంటీ మంజూరు చేయనుండటంతో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మిల్లర్లు అధికారులకు వివరిస్తున్నారు.

## అలుక కిషన్‌కు అవార్డు

సుభాష్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్‌కు దేశరత్న అవార్డు వరించింది. దేశరాజధాని ఢిల్లీలో జరిగిన సామాజిక కార్యక్రమంలో రతన్ టాటా జ్ఞాపకార్థం ఈ అవార్డును అందజేశారు. సామాజిక కార్యక్రమాల్లో అలుక కిషన్ సేవలకు ఈ అవార్డు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అలుక కిషన్ మాట్లాడుతూ భారతదేశం యొక్క సామాజిక సవాళ్లను పరిష్కరించడంలో సమిష్టి చర్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ తన గురువులు, సహచరులు తాను పనిచేసిన సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశరత్న అవార్డు రతన్ టాటా పేరుమీద దేశం యొక్క సామాజిక నిర్మాణానికి ఘణనీయమైన కృషి చేసిన వ్యక్తులకు ప్రతియేటా ఇవ్వనున్నారు. ఈ అవార్డు తనకు వరించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు ప్రధానోత్సవానికి రాజకీయ నాయకులు, బాలీవుడ్ తారలు హాజరయ్యారు.

## శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

సుభాష్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సీపీఎం కార్యకర్తల శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు పిలుపునిచ్చారు. ఈనెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు పార్టీ కార్యాలయంలో జరుగుతాయన్నారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాద్, రవికుమార్, ఎండి అబ్బాస్ హాజరవుతారని అన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో పార్టీ మౌళిక సూత్రాలు, రాజకీయ విధానంతో పాటు కార్యకర్తల కర్తవ్యాలను బోధించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులకు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం

ధర్పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మైలారం గ్రామంలో శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని గ్రామంలోగల పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. దంత వైద్యుడు సీనునాయక్ ఆధ్వర్యంలో చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దంతాలను శుభ్రం చేసుకోవడంతో పాటు దంతాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాంప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్‌ఎస్‌ఎస్ అమలు

ఖిల్లా, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఈనెల 24న ఆదివారం నిర్వహించనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ ఎగ్జామినేషన్ పరీక్ష కేంద్రాల వద్ద నూతన చట్టం 163 బిఎన్‌ఎస్‌ఎస్ అమలు చేయడం జరుగుతుందని ఇంచార్జి సిపి సింధూశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు జరుగుతున్నచోట ఒకరికంటే నలుగురు గుమ్మిగూడి ఉండరాదని తెలిపారు. మాల్‌ప్రాక్టిస్‌కు అవకాశం ఇవ్వరాదని అలా చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్‌ఎస్‌ఎస్ అమల్లో ఉండటం వల్ల పరీక్ష కేంద్రాలకు వంద మీటర్ల దూరం వరకు ఎవరూ ఉండరాదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించరాదని సూచించారు. ఆదివారం ఉదయం 8గంటల నుంచి 1గంట వరకు ఈ చట్టం అమల్లో ఉంటుందని ఆమె పేర్కొన్నారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఏసీపీ స్థాయి నుంచి సిబ్బంది అప్రమత్తంగా ఉండి పరీక్షలు నిర్వహించాలని అన్నారు.

## చికెన్ ధరలు





| రకం | లైవ్ | విత్‌స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| సుగుణ (కిలో) | రూ.190 | రూ.270 | రూ. 295 |
| వెన్‌కాబ్(కిలో) | రూ.200 | రూ.280 | రూ. 305 |

## బంగారం ధరలు



| బిస్కెట్ (10 గ్రా.) | ఆర్నమెంట్(10 గ్రా.) | వెండి(10 గ్రా.) |
|---|---|---|
| రూ.80700 | రూ.74500 | రూ.960 |

## సినిమా గైడ్ నిజామాబాద్

**పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్**

స్ర్కీన్-1 : అమరన్ (12.00, 3.30, 7.00, 10.30)
స్ర్కీన్-2 : మెకానిక్ రాకీ (11.45, 3.00, 6.15, 9.30)
స్ర్కీన్-3 : మందిర (10.45)
: కనక మహాలక్ష్మి (1.30)
: క (4.00)
: జీబ్రా (7.15, 10.40)
స్ర్కీన్-4 : లక్కీ భాస్కర్ (1.00, 7.05)
: దేవకినందన వసుదేవ (4.15, 10.20)

**ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..**

స్ర్కీన్-1 : మెకానిక్ రాకీ (10.30, 10.20)
: దేవకినందన వసుదేవ (1.30, 7.30)
: లక్కీ భాస్కర్ (4.30)
స్ర్కీన్-3: అమరన్ (10.20, 7.30, 10.30)
: జీబ్రా (1.30)
: మెకానిక్ రాకీ (4.30)

దేవి : మెకానిక్ రాకీ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : అమరన్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : కంగువా (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్: దేవకినందన వసుదేవ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్